:: "శ్రీమద్రామాయణం – **బా ల కా ం డ** – సకలసంపత్ప్రదం" ::

:: రచన : శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యులు – గానం : శ్రీ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ – 22.10.2021 ::

**01.** పల్లవి : కంటి శుక్రవారము గడియ లేడింట ।
అంటి అలమేల్మంగ అండ నుండే స్వామిని ॥ ॥ కంటి ॥

**02.** చరణం : సొమ్ములన్నీ కడబెట్టి సొంపుతో గోణముగట్టి ।
కమ్మని కదంబము కప్పు పన్నీరు ।
చెమ్మతోన వేష్టువలు రొమ్ముతల మొలచుట్టి ।
తుమ్మెద మైచాయతోన నెమ్మది నుండే స్వామిని ॥ ॥ కంటి ॥

**03.** చరణం : పచ్చకప్పురమె నూఱి పసిడి గిన్నెల నించి ।
తెచ్చి శిరసాదిగ దిగనలది ।
అచ్చెరపడి చూడ అందరి కన్నులకింపై ।
నిచ్చమల్లెపూవు వలె నిటుతానుండే స్వామిని ॥ ॥ కంటి ॥

**04.** చరణం : తట్టు పునుగే కూరిచి చట్టలు చేరిచి నిప్పు ।
పట్టి కరగించి వెండి పళ్యాల నించి ।
దట్టముగ మేనునిండ పట్టించి దిద్ది ।
బిట్టు వేడుక మురియు చుండే బిత్తరి స్వామిని ॥ ॥ కంటి ॥

- - -